ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ మెర్సి, సుకన్యల వివాహం, అవుట్‌గోయింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు, గాస్పల్ ఈవెనింగ్స్ నిమిత్తం ప్రార్థించండి

**నార్త్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్
మెదక్ - సహో. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్-సహో.కె.రవికుమార్ & సహోదరి.అరుణ కుమారి
సంగారెడ్డి - సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి.సుష్మ
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్ధిపేట-సహో.సి.సిహెచ్.నాగరాజ్

**బాన్సువాడ:** ఇబియస్‌కు అటెండ్ అవుతున్న న్యూ స్టూడెంట్స్, క్రమంగా కొనసాగుచున్న ఇజియఫ్ ప్రాత:కాల ప్రార్థనలు, బిచ్‌కుందలో సువార్త పరిచర్య ప్రయత్నాలను బట్టి స్తుతించండి

నూతన విద్యార్థులు స్థిరపరచబడునట్లు, 2వ బ్యాచ్ ఇబియస్ కొరకు, గ్రాడ్యుయేట్స్ అందరూ టీచింగ్‌లో ఎక్విప్ అగునట్లు, గర్ల్స్ మినిస్ట్రీ బలపడుటకు, బ్రదర్ రవి, బ్రదర్ లాలు వివాహాల నిమిత్తం ప్రార్థించండి

**నర్సాపూర్:** సిస్టర్ అంజూష పున్నారావ్‌కు నర్సపూర్ ట్రాన్స్‌ఫర్ అయినందుకు స్తుతించండి

బైబిల్ స్టడీస్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, నూతన కుటుంబాలు బ్రదర్ దినకర్, బ్రదర్ రాజులు పరిచర్యకు అటాచ్ అగునట్లు, దర్శనం కలిగి ఇజియఫ్ ప్రారంభించునట్లు ప్రార్థించండి

**జేఎన్‌టీయూహెచ్, సుల్తాన్‌పూర్:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్య దర్శనం కలిగి పనిచేయునట్లు ప్రార్థించండి

**సంగారెడ్డి:** క్రమంగా, అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకై స్తుతించండి

గ్రాడ్యుయేట్ కుటుంబాలు, పిల్లల ఆరోగ్యం, స్టూడెంట్స్ స్టడీస్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మరియు ఫాలో అప్ కొరకై ప్రార్థించండి

**సిద్దిపేట:** జరిగిన బాయ్స్ మరియు గర్ల్స్ సెమి క్రిస్మస్, రెగ్యులర్‌గా జరుగుచున్న ఇజియఫ్, మెడికల్ కాలేజీ గర్ల్స్ ఇబియస్, నూతనంగా యాడ్ అయిన కృష్ణ కుటుంబం, సిస్టర్ శ్రీవాణి తండ్రిగారి ఆరోగ్యమును బట్టి స్తుతించండి

జరిగిన సెమి క్రిస్మస్ ఫాలో అప్, బాయ్స్ బిబియస్ క్రమంగా జరుగునట్లు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, నూతన సంవత్సర పరిచర్య, జనవరిలో రాబోయే స్టాఫ్ కొరకు రూమ్, బ్రదర్ చిరంజీవి మామ ఆరోగ్యం, బ్రదర్ ప్రేమ్‌కు చెందిన భూమి ఆక్రమణ ఆగిపోవునట్లు ప్రార్థించండి

**మెదక్:** బ్రదర్ సైదా లాబ్ మేనేజర్‌గా నియమించబడినందుకు, హార్ట్ ప్రాబ్లమ్‌తో బాధపడుచున్న బ్రదర్ వెంకటరత్నం కొరకు, బ్రదర్ ఆనంద్ దంపతులకు చిల్డ్రన్ కొరకు, సిస్టర్ సునీత సుధాకర్ జాబ్ నిమిత్తం ప్రార్థించండి

**జహీరాబాద్:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ సునంద వివాహం, బ్రదర్ దిలీప్ ఆత్మీయంగా ఎదుగునట్లు, బ్రదర్ ప్రభుకుమార్ గారి తండ్రి (స్టీఫెన్) యొక్క బ్యాక్ డిస్క్ పెయిన్ మరియు ఎడమ చెయ్యి నొప్పి నుండి స్వస్థత, బ్రదర్ ప్రభుకుమార్ గారి అల్లుడు (అద్విత్ పాల్, 1 1/2 సం॥) దేవుని నడిపింపులో ఎదుగునట్లు, బ్రదర్ తుకారాం బోర్ వెల్‌లో ఎక్కువ నీరు వచ్చునట్లుగా ప్రార్థించండి

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి.ఉషా
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో.సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**సూర్యాపేట:** అర్థవంతంగా జరుగుచున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి

గర్ల్స్ బైబిల్ స్టడీస్ ఎఫెక్టివ్‌గా జరుగునట్లు, ప్రేయర్ వాక్స్ ద్వారా మరికొన్ని కాలేజీలను రీచ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్ సెటిల్మెంట్ మరియు వివాహాల నిమిత్తం ప్రార్థించండి

**షాద్‌నగర్:** నూతనంగా ఇజియఫ్‌కు యాడ్ అయిన బ్రదర్ ప్రశాంత్, జరిగిన ఇ-క్యాంప్ ఫాలో అప్‌ను బట్టి స్తుతించండి

ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**జడ్చర్ల:** బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనుటకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, భవిష్యత్తు, ఆత్మీయ ఎదుగుదల కొరకై ప్రార్థించండి

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై. సత్యవేలు
రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి.నీతూ మస్సీ
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి.సుజానా వెస్టన్
కూకట్‌పల్లి - సహో.జి.సందీప్ & సహోదరి.సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్

**ఇబ్రహీం పట్నం:** సిద్ధార్థ కాలేజీ, గురునానక్ యూనివర్సిటీ

స్టూడెంట్స్‌కు క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, జిఎన్ఐటిలో కొనసాగుచున్న బైబిల్ స్టడీని బట్టి స్తుతించండి

ఐబిపి మినిస్ట్రీ కొరకు, ఇబ్రహీం పట్నంలో ఉన్న బ్రదర్ రాము కుటుంబం కొరకు, మరికొన్ని కుటుంబాలు యాడ్ అగునట్లు, సిద్ధార్థ కాలేజ్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం, జిఎన్ఐటి కొరకు, బైబిల్ స్టడీస్ కంటిన్యూ అగునట్లు ప్రార్థించండి

**సనత్‌నగర్:** జరిగిన క్వాలిటీ డే ప్రోగ్రామ్‌ను బట్టి స్తుతించండి

బ్రదర్ సాల్మన్ జాబ్ కొరకు, బ్రదర్స్ విశాల్, రామ కృష్ణ, సురేష్, సాల్మన్ మరియు గోపాల్ వివాహాల కొరకు ప్రార్థించండి

**హైటెక్ సిటీ:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ కొరకు స్తుతించండి

యంగ్ గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో ఇన్వాల్వ్ అగుటకు, అన్‌రీచ్డ్ కాలేజీల కొరకు, బ్రదర్ కాశీ, బ్రదర్ జోసఫ్‌ల వివాహాల కొరకు, బ్రదర్ శామ్, బ్రదర్ శ్రీకాంత్ జాబ్స్ కొరకు ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్:** బ్రదర్ రామేశ్వర్ ఇస్రో త్రివేంద్రంలో జాయిన్ అగుటను బట్టి స్తుతించండి

అప్ కమింగ్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఇ–క్యాంప్, జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, న్యూ బాయ్స్ కాంటాక్ట్స్ కొరకు, బ్రదర్ సాలుబాబు కుమార్తె ఆపరేషన్, బ్రదర్ మణికంఠ కుమారుని ఆరోగ్యం, సిస్టర్ రూప మరియు సిస్టర్ మెర్సిల సుఖప్రసవం కొరకు ప్రార్థించండి

**కూకట్‌పల్లి:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, ఆన్‌లైన్ పరిచర్యను బట్టి స్తుతించండి

అప్‌కమింగ్ ప్రోగ్రామ్స్ కొరకు, ఇతర విశ్వాసం నుండి వచ్చిన విద్యార్థులకు బైబిల్ స్టడీస్ అటెండ్ అగుటలో వస్తున్న ఆటంకాలు తొలుగునట్లు, సరియైన మెంటరింగ్ కొరకు, నిరుద్యోగ మరియు అవివాహిత గ్రాడ్యుయేట్ల కొరకు ప్రార్థించండి

**ఉప్పల్:** బ్రదర్ సుదర్శన్ కుటుంబం కోవిడ్ నుండి కోలుకున్నందుకు స్తుతించండి

గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి

**సికింద్రాబాద్:** నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, ఇయర్ ప్లాన్ బట్టి స్తుతించండి

ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయునట్లు, స్టూడెంట్స్‌లో లీడర్‌షిప్ ఇనీషియేషన్ కొరకు, ఇబియస్, బిబియస్, యంపిసిలు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ శ్రీనివాస్ కుటుంబం, తల్లిదండ్రులు, సోదరుడి రక్షణ, సిస్టర్ అర్చన ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్ మరియు వివాహాల నిమిత్తం ప్రార్థించండి

**వికారాబాద్:** గడచిన సంవత్సరం జరిగిన పరిచర్య అంతటిని బట్టి స్తుతించండి

జరగనున్న డిటి క్యాంప్, బ్రదర్ నాగరాజు ఆర్ఆర్‌బి ఎగ్జామ్, ఆర్థిక ఇబ్బందులు మరియు తల్లిగారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**నాచారం:** బ్రదర్ మధురత్నకు దేవుడు అనుగ్రహించిన కుమార్తెను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ కాంటాక్ట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు సెటిల్మెంట్ కొరకు ప్రార్థించండి

**ఐడిపియల్:** బ్రదర్ ప్రసాద్ జెఆర్‌యఫ్‌లో సెలెక్ట్ అయినందుకు, జరిగిన రెండు క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి

బ్రదర్ శ్రీనివాస్ కుమార్తె ఆరోగ్యం కొరకు, గ్రాడ్యుయేట్ చిల్డ్రన్ ఆరోగ్యం, సిస్టర్ పూజ డెలివరీ, సిస్టర్ సౌజన్య ఆరోగ్యం, సిస్టర్ దేవి వివాహం నిమిత్తం ప్రార్థించండి

**సైనిక్‌పురి:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి

బ్రదర్ సతీష్ తల్లిగారి ఆరోగ్యం, క్రిస్మస్ ప్రోగ్రామ్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ కొరకు, అందరి ఆత్మీయ ఎదుగుదల, స్టూడెంట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి

**జీడిమెట్ల:** క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, స్థానిక స్టూడెంట్స్‌ను రీచ్ అగునట్లు, అందరి ఆర్థిక, ఆత్మీయ అవసరాల నిమిత్తం ప్రార్థించండి

**హెచ్‌సియు:** సెమిస్టర్ ఎగ్జామ్స్ వ్రాయుచున్న స్టూడెంట్స్ కొరకు, రీసర్చ్ స్కాలర్స్ వర్క్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, బై మంత్లీ మ్యాగజైన్ రెండవ ఇష్యూ నిమిత్తం ప్రార్థించండి

**ఓయు:** బ్రదర్ సజ్జన్‌కు ఏపీ గ్రామ సచివాలయం జాబ్, సిస్టర్ మెర్సి సుజాత కాటరాక్ట్ ఆపరేషన్ విజయవంతమైనందుకు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

సిస్టర్ మెర్సి సుజాతకు పూర్తి రికవరీ, ఎఫెక్టివ్ బిబియస్, ఇబియస్ తిరిగి ప్రారంభించుటకు, పీజీ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి

## విజ్ఞప్తి

**జనవరి 2021 నుండి ప్రతి నెల 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు.**

**రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.**

# రెగ్‌కాన్-2021



యు.ఇ.యస్.ఐ-టి.యస్ సౌత్ తెలంగాణ రెగ్‌కాన్-2021, జనవరి 14, 15 తేదిలలో సాయంత్రం 6 గం॥ నుండి 10 గం॥ వరకు ప్రభువు యొక్క మహా కృపను బట్టి ఆన్‌లైన్ జూమ్‌లో జరుపుకొనుటకు దేవుడు సహాయం చేసాడు.

రెగ్‌కాన్-2021ను బ్రదర్ సునీల్ కుమార్, (యు.ఇ.యస్.ఐ-టి.యస్ ప్రెసిడెంట్) గారి గ్రీటింగ్స్ ద్వారా, మనం పిలువబడిన పిలుపుకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయంతో సాత్వికంతోను నడుచుకోవాలనే తొలిపలుకులతో రెగ్‌కాన్-2021 ప్రారంభించబడింది. బ్రదర్ ఎ.జె ఆనందరాజ్ (ఇ.సి సెక్రటరీ), బ్రదర్ ఆడమ్ కుమార్ (వర్కింగ్ కమిటీ సెక్రటరీ), బ్రదర్ సుధీర్ కుమార్ (స్టేట్ సెక్రటరీ) వారి గ్రీటింగ్స్ తెలియచేసారు.

బ్రదర్ ప్రేమ్ కుమార్, ఎక్స్‌పోజిషన్స్‌లో పౌలు వలె 'మూవింగ్ విత్ ది మిషన్ ఆఫ్ గాడ్' కలిగి సువార్త పనిలో వ్యక్తి అన్‌రీచ్‌డ్ ఏరియాస్‌లో దేవుని సువార్తను త్యాగపూరితంగా ప్రకటించాలని తెలియజేసారు. బ్రదర్ బి.యం. జోసఫ్, డివొషన్స్‌లో దేవుని సువార్తను ఒక ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ప్రతి రోజు, ప్రతి స్థలంలో, ప్రతి పరిస్థితిలో పరిశుద్ధాత్ముని సహకారంతో సువార్త పనిలో నిమగ్నమైపోవాలని దేవుని మాటల ద్వారా హెచ్చరించారు. ప్లీనరీ సెషన్స్‌లో ఆత్మీయ క్రమశిక్షణ కలిగి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఉండాలని బ్రదర్ స్టాన్లీ జోన్స్ మరియు పరిచర్యలో చొరవ తీసుకొని చక్కగా పాల్గొనాలని బ్రదర్ జోసఫ్ (యన్.టి.పి.సి) తెలియజేసారు.

మహబూబ్‌నగర్ జిల్లా కో-ఆర్డినేటర్ బ్రదర్ వెంకటస్వామి, నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ బ్రదర్ రాబర్ట్, రీజినల్ స్టాఫ్ బ్రదర్ శ్రీనివాస్, డైరెక్టర్స్ బ్రదర్ సుందర్ మరియు బ్రదర్ రమేష్, కాన్ఫరెన్స్ హోస్ట్ బ్రదర్ సుధాకర్ మరియు ఇతరులు రెగ్‌కాన్-2021 మంచిగా జరగటానికి సహకరించారు.

75 ఫ్యామిలీస్, 22 సింగిల్ గ్రాడ్యుయేట్స్, 38 సీనియర్ స్టూడెంట్స్, 1 స్టాఫ్ ఫ్యామిలీ, 1 సింగిల్ స్టాఫ్ కాన్ఫరెన్స్‌కు హాజరైయ్యారు.

రెగ్‌కాన్-2021లో ప్రతి ఒక్కరిని **AMBITION-PROCLAMATION - COOPERATION, ROMANS 15:20** అనే అంశం ద్వారా బలపరిచిన దానిని బట్టి ప్రభువును స్తుతిద్దాం ●

– యం. వెంకన్న
సౌత్ తెలంగాణ రీజినల్ కో-ఆర్డినేటర్




# లెటీ బర్డ్ కౌమెన్
## (1870 – 1960)



– రూత్ వినయ్

'డైలీ డివోషన్స్'ను చదివే ప్రతి ఒక్కరికి ఎడారిలో సెలయేర్లు (స్ట్రీమ్స్ ఇన్ ద డిసర్ట్) మరియు స్ప్రింగ్స్ ఇన్ ద వ్యాలీ అనే పుస్తకాలు సుపరిచితమే. జీవితంలోని అనేక అంశాలను అనుదిన ధ్యానమాలికల ద్వారా అందరి హృదయాలను స్పృశించిన ఆ రచయిత్రి అమెరికా దేశానికి చెందిన శ్రీమతి చార్లెస్ ఇ కౌమెన్. పుస్తక రచయితగానే కాకుండా ఓరియంటల్ మిషనరీ సొసైటీ (OMS) సహ సంస్థాపకురాలుగా జపాన్, కొరియా దేశాలలో మిషనరీ పరిచర్య చేసిన క్రీస్తు సైనికురాలు లెటీ బర్డ్ కౌమెన్.

### వివాహం మరియు దేవుని పిలుపు

లెటీ మార్చి 3, 1870లో లియోవాలోని ఆఫ్టన్ (AFTON) లో ఐజక్ మరియు మార్గరెట్ బర్డ్ దంపతులకు జన్మించింది. ఆమెకు 13 సంవత్సరాల వయసులో ఛార్లెస్ కౌమెన్ అనే యువ టెలిగ్రాఫ్ ఆపరేటర్ పరిచయమయ్యాడు. తన 19వ ఏట 1889లో ఆమెకు ఛార్లెస్‌తో వివాహం జరిగింది. ఛార్లెస్ చికాగోలోని టెలిగ్రాఫ్ కార్యాలయంలో చాలాకాలం పని చేశాడు.

1901, ఫిబ్రవరి 1న కౌమెన్ దంపతులు మిషనరీలుగా పనిచేయటానికి జపాన్ దేశానికి బయలుదేరారు. వీరితో చికాగోలోని చర్చిలో పరిచయం అయిన స్నేహితుడు జూడి నకాడా మరియు టెలిగ్రాఫ్ కార్యాలయానికి చెందిన ఎర్నెస్ట్ కిల్బోర్న్ లు కలిసి పరిచర్య చేయడానికి ముందుకు వచ్చారు. వీరు నలుగురూ కలసి ఓరియంటల్ మిషన్ సొసైటీని స్థాపించారు.

## ఓరియంటల్ మిషన్ సొసైటీ స్థాపన

జపాన్లో పరిచర్య విస్తరించింది. 1903 నాటికి జపాన్‌లో రెండు బైబిల్ శిక్షణా సంస్థలు ప్రారంభించబడ్డాయి. పగటి పూట బైబిల్ తరగతులు నిర్వహిస్తూ సాయంత్రం ప్రజలకు సువార్త సేవలను అందించారు. జూడి నకాడా బోధలను వినడానికి అనేకులు తరలి వచ్చేవారు. 1910లో సియోల్ లో కూడా ఒక బైబిల్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

జపాన్ దేశంలోని ప్రజలకు సువార్తతో చేరువ కావాలని వీరి హృదయంలో తీవ్రమైన భారాన్ని కలిగి వీలైనంత ఎక్కువ మందిని చేర్చుకోవాలని వీరు ఆశించారు. తమ లక్ష్యాలతో ఎంతో ప్రగతి సాధించినప్పటికీ ఛార్లెస్ సంతృప్తి పడలేదు. 1913లో గ్రేట్ విలేజ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించారు. జపాన్‌లోని ప్రతి వ్యక్తి రానున్న ఐదేళ్లలో సువార్త వినాలనేది వారి లక్ష్యం. మిషనరీ బృందాలు ప్రతి పట్టణం, గ్రామం మరియు ఇంటికి వెళ్లి సువార్తను ప్రకటించి బైబిల్స్‌ను అందచేశారు. కానీ 1917లో ఛార్లెస్ అనారోగ్యానికి గురయ్యాడు. అతనితో పాటు లెటీ కూడా అమెరికాకు తిరిగి రావాల్సి వచ్చింది. వీరు 1918లో ఒఎంఎస్ (OMS) వారి ద్వారా తమ గ్రేట్ విలేజ్ క్యాంపెయిన్ ఎంతో విజయవంతంగా పూర్తయిందని, సుమారు 60 మిలియన్ల జపనీయులు సువార్తను తెలుసుకున్నారన్న వార్తను విని ఎంతో సంతోషించారు.

## లెటీ రచనలు

1902లో ఒఎంఎస్ (OMS) సహ వ్యవస్థాపకుడు ఎర్నెస్ట్ కిల్బోర్న్ 'ఎలక్ట్రిక్ మెసేజెస్' అనే నెలవారి ప్రచురణను ప్రారంభించినప్పుడు, తమ పరిచర్య యొక్క నివేదికలను లెటీ రాసింది. వీరు ఈ నివేదికలను అమెరికాలోని తమను బలపరిచే వారికి మెయిల్ చేసేవారు. దానికి వీరు ఒఎంఎస్ స్టాండర్డ్ (OMS Standard) అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఒఎంఎస్ అవుట్ రీచ్ (OMS Outreach) అని పిలవబడుతున్నది.

## స్ట్రీమ్స్ ఇన్ ద డిసర్ట్ (Streams in the desert)

జనవరి 1918లో అమెరికా దేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఛార్లెస్ ఆరోగ్యం బాగా క్షీణించింది. అతను నొప్పితో బాధపడుతున్నప్పుడు లెటీ ఎంతో ఆవేదన చెందేది. తన కష్టాలను మరియు దేవునితో సహవాసాన్ని తన అనుభవాల ఆధారంగా అనుదిన ధ్యానమాలిక వెలువరించింది. **పుస్తక శీర్షిక యెషయా 35:6 "కుంటివాడు దుప్పి వలె గంతులు వేయును మూగవాని నాలుక పాడును అరణ్యంలో నీళ్లు ఉబుకును. అడవిలో కాలువలు పారును".** ఈ పుస్తకం విజయవంతం అవుతుందని ఆమె ప్రచురణకర్త ఊహించలేదు. 3000 కంటే ఎక్కువ కాపీలు ముద్రించలేమని చెప్పారు. కానీ ఈ పుస్తకం పాఠకులను బాగా ఆకర్షించింది. తమ బాధలను ప్రేమగల, సర్వజ్ఞుడైన దేవునితో చెప్పడం ద్వారా శాశ్వతమైన ప్రయోజనాలు పొందగలమని అనేకులు తెలుసుకున్నారు. 1924లో ఛార్లెస్ మరణించాడు. అతని బైబిల్లో 'నాచే అసంపూర్తిగా ఉన్న పనిని కొనసాగించండి' అనే నోట్‌ని లెటీ గమనించింది. తాను దుఃఖంలో ఉన్నప్పటికీ ఛార్లెస్ ప్రారంభించిన ఒఎంఎస్ (OMS) పరిచర్యను కొనసాగించింది. ఆ సంస్థకు అధ్యక్షురాలిగా కొంత కాలం పని చేసింది.

## 'ప్రతి జీవికి క్రీస్తు' క్రూసేడ్

తన రచనలను కొనసాగిస్తూనే లెటీ 'ప్రతి జీవికి క్రీస్తు' అనే క్రూసేడ్ ప్రారంభించింది. ఆమె క్యాంప్ సమావేశాల్లో ప్రసంగించేది. జపాన్‌లోని ప్రతి వ్యక్తికి సువార్తను ప్రకటించాలని తన భర్త ఛార్లెస్ పిలుపు ఇచ్చినట్లే, అన్ని దేశాలకు సువార్తను ప్రకటించాలని లెటీ బలమైన పిలుపునిచ్చింది. వీరు అప్పటికే జపాన్, కొరియా మరియు చైనా దేశాలకు వెళ్లారు కాబట్టి భారతదేశం, దక్షిణ అమెరికా, యూరప్ వెళ్ళడానికి ప్రణాళికలు రూపొందించారు. ఐరోపాలోని జర్మనీలో నాజీ ప్రభుత్వం రాకముందు జరిగిన గొప్ప సువార్త ప్రయత్నాల్లో ఒకటిగా గుర్తించబడింది. 1941లో మెక్సికోలో ప్రారంభించబడి, 5 సం॥రాల కాలంలో ఇవాంజలికల్ చర్చిల సభ్యత్వం రెట్టింపయ్యింది. లెటీ ఊహించని విధంగా దక్షిణ అమెరికాలో సువార్తకు ద్వారాలు తెరువబడ్డాయి. కొలంబియాలో ఒక బైబిల్ శిక్షణా సంస్థను కూడా ప్రారంభించారు.

## ముగింపు

1949 చివరలో ఒఎంఎస్ (OMS) అధ్యక్షురాలిగా లెటీ పదవీ విరమణ చేసింది. 'కౌమెన్ పబ్లికేషన్స్ ఇంక్' మరియు 'వరల్డ్ గాస్పల్ క్రూసేడ్స్' అనే రెండు పేర్లతో ఏర్పడిన కొత్త కార్పొరేషన్ అధ్యక్ష పదవిని ఆమె అంగీకరించింది. 1957లో 87 సం॥రాల వయస్సులో లెటీ అనారోగ్యానికి గురైంది. మూడు సం॥రాల తర్వాత 1960 ఏప్రిల్ 17 ఈస్టర్ ఆదివారం నాడు ఆమె మరణించింది. ఆమె రచించిన 'ఎడారిలో సెలయేర్లు' ప్రతి సంవత్సరం ముద్రించబడుతూ 6 మిలియన్‌లకు పైగా అనేక భాషలలో ప్రపంచ ప్రజలకు చేరువైంది. **(మన ప్రార్థనలకు సమాధానం రావచ్చు, అయినప్పటికీ దాని విధానాన్ని మనం గ్రహించలేం. శీతాకాలంలో భూమిలో విత్తనం దాచబడి చనిపోయినట్లుగా అనిపించినప్పటికీ వసంత కాలంలో వేరు తొడిగి చిగురిస్తుంది – ఎడారిలో సెలయేర్లు నుండి)**

శతాబ్ద కాలం క్రితమే వినూత్న విధానాలతో విశ్వ సౌవార్తీకరణ నినాదంతో ప్రభువు పరిచర్యను చేసిన లెటీ మరియు ఛార్లెస్ కౌమెన్‌ల జీవితం నేటి తరానికి స్ఫూర్తి కాగలదని ఆశిస్తున్నాను ●

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)**

**రూత్ వినయ్,** గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మరియు కూకట్ పల్లిలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు



**నా** పేరు సిద్దు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నేను దేవుని తెలుసుకొనక ముందు భయంకరమైన విగ్రహారాధన చేసేవాడిని. అంతే కాకుండా ఫ్రెండ్స్‌తో చెడుగా తిరగడంతో జీవితాన్ని వ్యర్థం చేసుకున్నాను. అమ్మా నాన్నలకు లోబడక లోకం తీరును అలవరుచుకున్నాను. సినిమాలు చూస్తూ అదే జీవితమనుకొని సినిమాలోని వ్యక్తులను మాదిరిగా తీసుకుని జీవించాను. విగ్రహారాధనలో భాగంగా ప్రతి విగ్రహ పండగలకు వెళ్లేవాడిని. చెడు ఆలోచనలతో మనశ్శాంతి లేక జీవితానికి ఒక అర్థం, ఉద్దేశం లేకుండా జీవించాను.

ఇంట్లో అందరితో చాలా గొడవలు, సమస్యలు, అనారోగ్యం. దాంతో చెడ్డ పేరు వచ్చింది. మా బంధువులు అయిన వారు క్రైస్తవులుగా ఉన్నారు. అప్పుడు ఒకరోజు మా ఇంటికి వారు వచ్చి దేవుని సువార్త చెప్పారు. మేము నమ్మలేదు. మా ఇంట్లో అమ్మ ఒక్కతే నమ్మి వారితో కలిసి మందిరానికి వెళ్ళేది. అమ్మ ప్రార్థనలో ఎదగడం, ఆమె ప్రార్థన ద్వారా మేము మందిరానికి వెళ్లి యేసుక్రీస్తు నిజమైన దేవుడని తెలుసుకున్నాం. మేము మందిరానికి వెళ్తున్నామని చాలామంది చాలా మాటలు అన్నారు. అయినప్పటికీ ప్రార్థన చేసుకుంటూ మందిరానికి వెళ్తున్నాం.

నేను ఇ.యు ద్వారా లక్షెట్టిపేటలో జరిగిన క్యాంపుకు హాజరయ్యాను. అదే నా మొదటి ఇ-క్యాంప్. అక్కడ చాలామంది అన్న వాళ్ళు దేవుని వాక్యం గురించి లోతుగా చెప్పారు. సాక్ష్యం కూడా చెప్పారు. వాళ్ల జీవితాలు రక్షింపబడక మునుపు, రక్షింపబడిన తర్వాత ఎలా ఉండేవో చెప్పారు. ఆ క్యాంపులో నిజంగా దేవుడు నాతో మాట్లాడాడు. ఆ క్షణమే యేసు క్రీస్తును నా సొంత రక్షకునిగా అంగీకరించి పశ్చాత్తాపంతో ఏడుస్తూ నా పాపాలు దేవుని ఎదుట ఒప్పుకున్నాను. ఆ క్యాంపులోనే రక్షింపబడ్డాను. తర్వాత నా జీవితంలో చాలా మార్పులు దేవుడు తీసుకువచ్చాడు. నా జీవితాన్ని పూర్తిగా దేవునికి అప్పగించుకున్నాను. మా ఫ్రెండ్స్‌తో తిరగడం, విగ్రహారాధన చేయడం అన్ని మానేసా.

దేవుని పనిలో, ప్రార్థనలో, ఆత్మీయతలో ఎదుగుతూ వచ్చాను. అప్పటి జీవితం గురించి చెడుగా మాట్లాడిన వారే ఇప్పుడు మంచిగా మాట్లాడుతూ, నా గురించి, నా జీవితం గురించి ఇతరులకు చెప్పారు. నా ద్వారా కొంతమంది ఫ్రెండ్స్ క్యాంపుకు హాజరయ్యారు. ఒకప్పుడు చెడుగా సాక్ష్యం చెప్పిన వారు ఇప్పుడు మంచి సాక్ష్యం ఇస్తున్నారు.

యేసయ్య నిజమైన దేవుడు అని తెలుసుకొని రక్షింపబడిన తర్వాత, నా జీవితం సమాధానం, నెమ్మదితో కొనసాగుతుంది. నా జీవితంలో దేవుడు ఎన్నో అద్భుత కార్యాలు చేసాడు. నా పాత జీవితంలో మనుష్యుల తాత్కాలిక ప్రేమతో జీవించాను కానీ ఇప్పుడు నిజమైన, శాశ్వతమైన యేసు క్రీస్తు ప్రేమతో జీవిస్తున్నాను. అందును బట్టి దేవునికే మహిమ కలుగును గాక! ఆమెన్! ●

**సిద్దు,** డిగ్రీ (బి.యస్సీ, బిజడ్‌సి) మొదటి సంవత్సరం లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నారు



# భరోసా

– శ్యామలా కృపారావు

**న్యూస్ పేపర్‌ని తలక్రిందులుగా పట్టుకుని నిరాశగా, ఆందోళనగా శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్న తన భార్య సునయనను చూసి కంగారు పడుతూ గాబరగా ఆమె వద్దకు వచ్చి, భుజం మీద చేయి వేస్తూ, ఏమయ్యింది సునయనా? అంత ధీర్ఘంగా ఆలోచిస్తున్నావ్? ఏదైనా ఆఫీసులో ప్రాబ్లమా? అన్నాడు తన కంగారును బయటకు కనిపించనీయకుండా కిరణ్.**

**ఉలిక్కి పడి భర్త వైపు చూస్తూ... అదేమి కాదన్నట్లు అడ్డంగా తల ఊపింది చాలా బాధగా. మరెందుకు? ఇంతలా ఆలోచిస్తున్నావ్? అంటూ ఆమె చేతిలోని న్యూస్ పేపర్‌ను మడత పెడుతూ అడిగాడు ఆప్యాయంగా ఆమె ప్రక్కన కూర్చుంటూ. కాసేపు మౌనం వహించి చెప్పడం ఆరంభించింది.**

మన పిల్లల గురించేనండి. మన పెద్దాడు విన్నీ సెకెండ్ క్లాస్ నుండి థర్డ్ క్లాస్‌కు వెళ్ళబోతున్నాడు. వాడి సెకండ్ క్లాస్ అంతా ఇంటి దగ్గరే నడిచింది. చిన్నోడు సన్నీని బళ్ళో వేద్దామనుకొనే లోపే ఈ కరోనా వచ్చిపడింది. అది వాయిదా పడింది. మన పెద్దాడు ఆ ఆన్‌లైన్ క్లాస్‌ల్లో ఏం నేర్చుకున్నాడో గానీ... టెక్నికల్ స్కిల్స్ మాబాగా వచ్చాయి. స్క్రీన్ షేర్ చేయడం, టీచర్ చెప్పే టాపిక్ తనకు నచ్చితే థమ్స్ అప్ చేయడం... హ్యాండ్ రైజ్ చేయడం, డిజిటల్ క్లాప్స్...ఇమోజీస్

**"నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు"**

వాడటం ఒక్కటేంటి... మీకు లాగా అన్నింటిని చేసేస్తున్నాడు. టీచర్ రాకమందు ఉన్న ఆ పది నిమషాల బ్రేకులో పిల్లలంతా వీటి గురించే మాట్లాడుకుంటారు. వర్చువల్ బ్యాక్‌గ్రౌండ్స్ తనకు నచ్చిన విధంగా మార్చుకోవడం... చాటింగ్ చేయడం... అబ్బా! వీళ్ళు మన తరాన్ని దాటి పోయారండీ... అంటూ సునయన చెప్పుకుంటూ పోతూంటే...

మొన్న ఇ.యు క్రిస్మస్‌కు జూమ్ మీటింగ్‌కు వర్చువల్ బ్యాక్‌గ్రౌండ్‌లో క్రిస్మస్ సీన్ ఉండేలా విన్నీ తనకు సెట్ చేసిన విషయం కిరణ్‌కు గుర్తొచ్చి ఒకవైపు గర్వంగా ఫీలవుతూ... మరోవైపు కాస్త భయంగా తన భార్యవైపు చూస్తూ... "అవునవును" అన్నాడు.

తిరిగి చూసేలోపు సంవత్సరం గిర్రున తిరిగి కొత్త సంవత్సరం కూడా రానే వచ్చింది. ఈ సారైనా సన్నీని స్కూల్లో జాయిన్ చేద్దామనుకుంటే అది కూడా కుదిరేటట్లు లేదు. ఇప్పుడల్లా ఈ కరోనా పరిస్థితులు బాగుపడేటట్లు లేవు. దీనికి తోడు తగుదునమ్మా అంటూ క్రొత్త స్ట్రెయిన్ కూడా వచ్చి పడింది.

"ఇంతకీ పిల్లల్ని స్కూల్‌లో జాయిన్ చేయాలా వద్దా? ఒకవేళ ఈ సంవత్సరం కూడా చదువులు ఆన్‌లైన్‌లో కొనసాగితే సన్నీగాడి పరిస్థితి ఏంటీ?... జీవితాంతం గుర్తుండాల్సిన స్కూల్ మొదటి రోజులు ఈ ఆన్‌లైన్‌లో కొనసాగితే ఎలా? వీటన్నిటి కంటే నన్ను మరింత కలవరానికి గురిచేసేది ఏంటంటే ప్రభుత్వం కొత్తగా చేపట్టబోయే 'జాతీయ విద్యా విధానం'. ఈ వార్తలు అప్పుడప్పుడూ న్యూస్ పేపర్‌లో కనబడుతూ నన్ను మరింత కలతకు గురిచేస్తున్నాయి. అసలు ఏంటి ఈ 'నూతన జాతీయ విద్యా విధానం 2020' అంటే? అది ఎంతవరకు మన పిల్లలకు, నేటి విద్యార్థులకు పనికొస్తుంది" అంది సునయన ఆవేదనగా కన్నీరు కారుస్తూ. ఆమె కన్నీళ్ళు చూసి చలించిపోయాడు. ఆమె బాధలో అర్థం ఉంది అనుకున్నాడు. "ఊరుకో సునయనా! బాధపడకు" అన్నాడు కిరణ్.

తాము కూర్చున్న సోఫాకు ఎదురుగా ఉన్న బెడ్‌పైన ఆదమరిచి నిద్రపోతున్న తన పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఒక్క క్షణం ఆందోళనకు గురయ్యాడు కిరణ్. ఎదురుగా న్యూ ఇయర్ క్యాలెండర్‌లోని వాక్యం యిర్మీయా 29:11 లో "నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములే గాని హానికరమైనవి కావు" ఆ వాక్యం చదవగానే ఎంతో ధైర్యం ఊరట కలిగాయి కిరణ్‌కు.

దేవుడు తనకిచ్చిన ధైర్యాన్ని, ఆయన హామీని తన భార్యతో పంచుకోవాలని, నూతన విద్యా విధానం గురించి తను విన్న, చదివిన విషయాలన్నిటినీ గుర్తు చేసుకుంటూ ఇలా చెప్పాడు.

"చూడు సునయనా! నువ్వు ఇలా డీలా పడిపోతే ఎలా? స్టూడెంట్స్‌ని ఎలా కౌన్సిల్ చేస్తావ్? వారిలో ఏవిధంగా ధైర్యాన్ని నింపుతావు?"

ప్రస్తుతం ప్రపంచం చాలా స్పీడుగా మారిపోతుంది. ఒక మార్పుకు అడ్జెస్టు అయ్యేలోపు మరొక మార్పు వస్తూ ఉంది. కాబట్టి విద్యావిధానంలో కూడా మార్పు అవసరమే. నేటి విద్యార్థులకు క్రొత్త విధానం రావాలి. విద్య అంటే... కేవలం పరీక్షల్లో వచ్చే మార్కులే సర్వస్వమై పోయి నిజ జీవితానికి...చదువుతున్న చదువులకూ ఏ మాత్రం పొంతన లేక మల్టిపుల్ స్కిల్స్‌కు ప్రాధాన్యత లేక విద్యార్థి లోకం ఎంతో సతమతమవుతూ ఉంది. ఇవాల్టి విద్యా వ్యవస్థ మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మనం ఇప్పటి దాకా 10+2 చదివాం. 5 సం॥ తర్వాత స్కూల్ చేరడం. కానీ రాబోయే విద్యా విధానంలో 3 సం॥రాలకే స్కూల్.

5+3+3+4 సిస్టమ్ అంటే

3 ఏళ్ళకే ప్రీ ప్రైమరీ...

3-8 సం॥ వరకు మొదటి దశ అంటే నర్సరీ నుండి రెండవ తరగతి వరకు

9-10 సం॥ రెండో దశ అంటే 3 నుండి 5వ తరగతి వరకు

12-14 సం॥లు మూడవ దశ అంటే 6 నుండి 8 తరగతి వరకు,

15-18 సం॥లు నాలుగవ దశ అంటే తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ వరకు

అంటే ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ప్రతి ఒక్కరిని చదువుకోనేలా చేయడం "నిర్బంధ ఉచిత విద్య" లక్ష్యం.

ఉన్నత విద్యలో డిగ్రీ 4 ఏండ్లు. అందులో ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్ ఉంటాయి. ఒక వేళ మధ్యలో 1,2 సం॥లకు చదువు మానేస్తే డిప్లమా సర్టిఫికెట్ ఇస్తారు. 3 ఏండ్లకు మానేయాల్సి వస్తే డిగ్రీ సర్టిఫికెట్ వస్తుంది. 4వ ఏడు రీసెర్చ్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

పరీక్ష విధానంలో కూడా మార్పు ఉంది. సంవత్సరం చివరలో ఒక్కసారి పరీక్షలు కాకుండా సంవత్సరానికి రెండుసార్లు పరీక్షలు ఉంటాయి. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో అనేక స్కిల్స్‌ను కూడా పరిగణలోకి తీసుకుంటారు.

అయినా సునయనా! గొప్ప దేవుడు మన పక్షాన ఉంటే భయమెందుకు? ఏ పరిస్థితులైనా ఆయన ప్రేమ నుండి మనలను వేరు చేయలేవు... ఉన్నవైననూ, రాబోవువైననూ ఏవీ మనకు నష్టం కలుగజేయవు.

మన పిల్లలు... దేవుడు తన కోసం పెంచడానికి... ఆయనిచ్చిన పిల్లలు. ఆయన పిల్లలు వాళ్ళు. ప్రతి సమస్యనూ ఆయన దృష్టికి తీసికెళ్ళాలి గానీ, ఇలా చింతపడుతూ కూర్చుంటే ఎలా? దేవుని గైడెన్స్‌తో ఆయన కోసం పెంచాలి. చింత యావత్తు ఆయనపై వేయాలి. ఆయన్ని అడగాలి. ఆ తర్వాత అడుగెయ్యాలి.

నేటి క్రైస్తవ కుటుంబాల్లోని పిల్లలే రేపటి సంఘ నాయకులు, సంఘ కాపరులు... కళాశాలను ప్రభావితం చేస్తూ విద్యార్థులను దేవుని వైపు మళ్ళించే ఇ.యు విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు. సమాజాన్ని సరైన దారిలో నడిపించే ఉత్తమ పౌరులు, ఉత్తమ నాయకులు అవ్వాలి. ఆవిధంగా వారిని ప్రోత్సాహించాలి.

రాబోయే విద్యావిధానం కానీ, ఉన్న విద్యావిధానం కానీ ఏదైనా సరే, తన పిల్లలకు ఏది అవసరమో ఆవిధంగానే ఆయన మనలను నడిపిస్తాడు. ఆయన దుర్గంలో ఉన్నవారు సురక్షితంగా నివసిస్తారని బైబిల్ చెప్తోంది.

'అధికారులు, వారి అధికారాలు మన దేవుని చేతిలో ఉన్నాయి సునయనా! "భయపడకు" అని ఆయన ఇచ్చే అభయం "ఎంత త్రవ్వి తీసినా తరగని ఖనిజం" అంటూ కిరణ్ చెప్పే మాటలు వింటూ, కన్నీళ్ళు తుడుచుకుంటూ 'థ్యాంక్ గాడ్' అంది సునయన.

ఇద్దరూ తలలు వంచి ప్రార్థించారు. తన హృదయంలోని భారం తీరి తేలిక అయ్యేవరకు ప్రార్థించింది సునయన, దేవుడిచ్చిన 'భరోసా'ను ఫీలవుతూ ●



"నేటి క్రైస్తవ కుటుంబాల్లోని పిల్లలే రేపటి సంఘ నాయకులు, సంఘ కాపరులు... కళాశాలను ప్రభావితం చేస్తూ విద్యార్థులను దేవుని వైపు మళ్ళించే ఇ.యు విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు"

శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి జోన్ గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు



# భూపాలపల్లి




– అనీల్ మాతాంగి

భూపాలపల్లి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక ప్రాముఖ్యమైన పట్టణం. ఇది వ్యవసాయం, లిఫ్ట్ ఇరిగెషన్, బొగ్గు గనులు, థర్మల్ పవర్ స్టేషన్ మరియు కళాశాలకు పేరుగాంచింది. పరిచర్య విషయంలో దశాబ్దాలుగా బీడుబారిన దున్నబడని బీడు భూమి. ప్రభు కృపను బట్టి 2008లో బ్రదర్ శంకర్ భూపాలపల్లికి రావడం, స్టాఫ్ వర్కర్స్ మరియు వరంగల్ గ్రాడ్యుయేట్స్ కన్నీటి ప్రార్థన, ప్రేయర్ వాక్స్ వలన పరిచర్య ఆరంభించబడింది. 2017లో ఉద్యోగ రీత్య సింగిల్ గ్రాడ్యుయేట్ సిస్టర్ సుప్రియ, అలాగే బ్రదర్ సుబ్బారావుల కుటుంబం భూపాలపల్లికి రావడం, ఇజియఫ్, ఇ.యు బైబిల్ స్టడీస్ ప్రారంభమవ్వడం, వన్ డే రిట్రీట్స్, ఇవాంజలిస్టిక్ క్యాంప్ జరగడం ఎంతో ఆనందదాయకం. తరువాత కొన్ని ఆటంకాలు రావడంతో పరిచర్య మందగించింది. ప్రభు మహా కృపను బట్టి గత సంవత్సరం గ్రాడ్యుయేట్ హెల్పర్ కిరణ్ మరియు పయనీరింగ్ టీం, స్టాఫ్ చొరవ వలన ఇబియస్ ప్రారంభించబడింది. ఈ ప్రాంతంలో పరిచర్య చక్కగా జరగాలని ప్రార్థన.

స్టాఫ్ వర్కర్స్ బ్రదర్ లాజరస్, బ్రదర్ పురుషోత్తం ఫ్రాన్సిస్, బ్రదర్ వెంకట్, బ్రదర్ జంగా యోసేబు, బ్రదర్ ప్రేమ్ పుల్లన్న, బ్రదర్ సుధీర్ కుమార్, బ్రదర్ అప్పారావ్, బ్రదర్ రాజేష్, గ్రాడ్యుయేట్ హెల్పర్స్ బ్రదర్ రోహిన్ కుమార్, బ్రదర్ కిరణ్ కుమార్, రీజినల్ కో–ఆర్డినేటర్స్, డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్, గ్రాడ్యుయేట్స్ మరియు విద్యార్థులు భూపాలపల్లి పరిచర్యను ముందుకు తీసుకువెళ్ళడంలో ఎంతో కృషి చేసారు.

బ్రదర్ ప్రవీణ్ (బెల్లంపల్లి ఇజియఫ్), బ్రదర్ పీటర్ (ఓయు ఇజియఫ్), వరంగల్ ఇయు, కెయు స్టూడెంట్స్ అయిన సంపత్, అనిల్, సామ్యూల్ ప్రశాంత్ భూపాలపల్లి ఇ.యుకు చెందిన విద్యార్థులు.

**ఆటంకాలు**

1. ఇతర అవిశ్వాస విద్యార్థి సంస్థల నుండి వ్యతిరేకత
2. మత ఛాందస రాజకీయ పార్టీల నుండి వ్యతిరేకత
3. బ్రహ్మకుమారి, సద్గురు మరియు సాయి ట్రస్ట్ల ప్రభావం

**ప్రార్థనాంశాలు**

1. ఇ.జి.యఫ్‌ను తిరిగి ప్రారంభించడానికి
2. క్రమమైన బైబిలు స్టడీస్ కొరకు

**పిజి కళాశాలు**

1. ప్రభుత్వ పిజి కళాశాల
2. సంఘమిత్ర పిజి కళాశాల
3. శ్రీ చైతన్య పిజి కళాశాల

**డిగ్రీ కళాశాలలు**

1. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
2. సంఘమిత్ర డిగ్రీ కళాశాల
3. వాసవి దేగ్గరా కళాశాల
4. న్యూ సైన్స్ డిగ్రీ కళాశాల

**జూనియర్ కళాశాలలు**

1. ప్రభుత్వ జూనియర్ కళాశాల
2. వికాస్ జూనియర్ కళాశాల
3. తేజస్విని జూనియర్ కళాశాల
4. పవిత్ర జూనియర్ కళాశాల

**అనీల్ మాతాంగి, అసిస్టెంట్ ప్రొఫెసర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ మరియు వరంగల్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్‌గా ఉంటున్నారు**

# NEWS ALERTS

## మహిళల ఆసియాకప్ ఫుట్‌బాల్-2022కి భారత్ ఆతిథ్యం

వచ్చే ఏడాది(2022)లో జరిగే మహిళల ఆసియా కప్ ఫుట్‌బాల్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. 2022 జనవరి 20 నుంచి ఫిబ్రవరి 6 వరకు ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుందని ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ) ప్రకటించింది.

ఆసియా కప్ (2022)లో భారత్ సహా 12 జట్లు పోటీపడతాయి. ఎనిమిది జట్లు క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంటాయి. 2023 ఫిఫా మహిళల ప్రపంచకప్‌కు ఆసియా కప్ అర్హత టోర్నీగా పని చేస్తుంది.

❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋

## నీలిట్, దిల్లీలో 125 పోస్టులు

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(నీలిట్), దిల్లీ సెంటర్ ఒప్పంద ప్రాతిపదికన ఐటీ రిసోర్స్ పర్సన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- ♦ ఐటీ రిసోర్స్ పర్సన్లు
- ♦ మొత్తం ఖాళీలు: 125

| | | |
|---|---|---|
| 1) అసిస్టెంట్ ప్రోగ్రామర్: 25 | 2) అసిస్టెంట్ నెట్‌వర్క్ ఇంజినీర్: 01 | 3) ప్రోగ్రామర్: 04 |
| 4) సీనియర్ ప్రోగ్రామర్: 49 | 5) నెట్‌వర్క్ స్పెషలిస్ట్: 01 | 6) సిస్టం అనలిస్ట్: 06 |
| 7) ప్రోగ్రామర్ అసిస్టెంట్: 02 | 8) డెవలపర్: 01 | 9) ప్రోగ్రామర్ అసిస్టెంట్: 21 |
| 10) సిస్టం అనలిస్ట్: 02 | 11) ఐటీ అసిస్టెంట్: 10 | |

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీసీఏ/ బీఎస్సీ, బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్, ఎంసీఏ ఉత్తీర్ణత. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి. సంబంధిత టెక్నికల్ సబ్జెక్టుల్లో నైపుణ్యాలు ఉండాలి.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. తుది ఎంపిక ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభ ఆధారంగా ఉంటుంది. ఇంటర్వ్యూ/ రాతపరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు సంబంధించిన తేదీలను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

**దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.**

**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 31.01.2021.** **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 15.02.2021.**

## ఐఓసీఎల్‌లో జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్), రిఫైనరీస్ డివిజన్‌కి చెందిన బరౌనీ రిఫైనరీ కింది పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- ♦ జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (ప్రొడక్షన్)
- ♦ మొత్తం ఖాళీలు: 16

**అర్హత:** కనీసం 50% మార్కులతో కెమికల్/ రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా/ బీఎస్సీ(మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ/ ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ) ఉత్తీర్ణత. సంబంధిత పనిలో కనీసం ఏడాది పని అనుభవం ఉండాలి.

**వయసు:** 18-26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్ (ఎస్‌పీపీటీ) ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. రాత పరీక్షలో కనీసం 40% అర్హత సాధించిన వారు ఎస్‌పీపీటీకి అర్హత సాధిస్తారు. రాత పరీక్షలో సాధించిన మెరిట్, ఎస్‌పీపీటీలో అర్హత సాధించిన అభ్యర్థులను తుది ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.**

**ముఖ్యమైన తేదీలు:**

**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 28.01.2021.**

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 19.02.2021.**

**రాత పరీక్ష తేది: 28.02.2021.**

**రాత పరీక్ష ఫలితాలు వెల్లడించే తేది: 09.03.2021.**

**స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్ (ఎస్‌పీపీటీ) తేది: 15, 16.03.2021.**

ఈ సమాచారం ఈనాడు ప్రతిభ నోటిఫికేషన్స్ నుండి సేకరించడమైనది

# జనవరి‘21 పజిల్

## యెహోషువ (1-6 అధ్యాయాలు)



**నిలువు:**

1. యెహోషువ తండ్రి పేరు ఏమిటి? (క్రింద నుంచి)
2. యాజకులైన లేవీయులు దేనిని మోసుకుంటూ యొర్దాను నది దాటారు?
3. ఇశ్రాయేలీయులు యొర్దానుకు వచ్చి దాటక మునుపు ఎక్కడ నుండి బయలుదేరారు?
4. యెహోషువ కన్నులెత్తి చూడగా, దూసిన కత్తి చేతపట్టుకొని తన ఎదుట నిలిచింది ఎవరు?
5. యొర్దానులో నుండి తెచ్చిన పండ్రెండు రాళ్లను యెహోషువ ఎక్కడ నిలువబెట్టాడు?
8. రాహాబు తన ఇంటి కిటికీకి ఏమి కట్టెను?
10. యెరికో పట్టణం కట్టించ పూనుకొనువాడు యెహోవా దృష్టికి ఎలాంటివాడు?
13. ఇశ్రాయేలీయులు ఏ నదిని ఆరిన నేల మీద దాటిరి?

**అడ్డం:**

1. యొర్దాను తీరమునున్న అమోరీయుల యిద్దరు రాజులలో ఓగుతో పాటు ఉన్నది ఎవరు? (కుడి నుంచి)
4. దేవునికి ప్రతిష్టములగు వెండి, బంగారం, ఇత్తడి మరియు ఇనుప పాత్రలన్నీ దేనిలో ఉంచాలని యెహోషువ ఆజ్ఞాపించెను?
6. యొర్దాను నుండి తెచ్చిన రాళ్లు ఎవరికి చిరకాలం జ్ఞాపకార్థముగా ఉండును?
7. ఇశ్రాయేలీయులకు మన్నా దొరకని సంవత్సరమున ఏ దేశపు పంటను తిన్నారు?
9. దేని నుండి కుడికిగాని, ఎడమకు గాని తప్పిపోకూడదని దేవుని ఆజ్ఞ? (కుడి నుండి)
11. ఇశ్రాయేలీయులు గిల్గాలులో ఏ పండుగను ఆచరించారు?
12. సున్నతి గిరి అనే స్థలం దగ్గర ఇశ్రాయేలీయులు ఏ కత్తులతో సున్నతి చేయబడిరి?
14. పైనుండి పారు నీరు ఏ పురమునకు దగ్గర ఏకరాశిగా నిలిచెను?
15. నిన్ను విడువను, నిన్ను __________. (యెహోషువ 1:6)
16. ఇశ్రాయేలీయుల భయం చేత యెరికో దేశ నివాసులందరికి ఏమి చెడినది?


– డి.రాము,
లెక్చరర్, టి.ఎస్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్
మరియు కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్


# డిసెంబర్‘20 పజిల్ జవాబులు

## దానియేలు (9-12 అధ్యాయాలు)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | 1 న్యా |
| | | | | 2 ప్ర | | | 3 మూ | | | | య |
| | | | | వ | | | డు | | | | స్థ |
| | | | | క్త | | 4 దే | వా | ది | దే | వు | డు |
| 5 న | క్ష | త్ర | 6 ము | లు | | | ర | | | | |
| | | | న | | 7 అం | త్య | ము | | | | |
| | | | ర్శ | | త్య | | 8 లు | యే | బ్రి | గ | |
| | | | ద | | కా | | | | | | |
| 9 యె | | | | | ల | | | | | | |
| రూ | | | 10 బు | ద్ధి | మం | తు | 11 లు | | | | |
| ష | | | | | దు | | యే | | | | |
| లే | | | | | | | ఖా | | | | |
| 12 ము | స్త్ర | శా | ర్మ | ధ | | | మి | | | | |

**విజేతలు**

1. పి.రాణి జగదీష్, మిర్యాలగూడ 2. యం.ప్రియాంక, కొండమల్లెపల్లి 3. ఆర్. వినయ్, కామారెడ్డి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"రాతికొండలోనుండి వారికొరకు ఆయన నీళ్లు ఉబుక జేసెను ఆయన కొండను చీల్చగా నీళ్లు ప్రవాహముగా బయలుదేరెను" యెషయా 48:21.**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

అందరికి 2021 నూతన సంవత్సర శుభాకాంక్షలు!

మరొక నూతన సంవత్సరంలోనికి మనలను ప్రవేశపెట్టిన దేవాది దేవునికి ఎన్నో స్తుతులు. మునుపటి సంవత్సరాలతో పోలిస్తే 2020 సంవత్సరం ఎంతో భిన్నమైనది, అనేకమైన మహమ్మారి దినాల గురించి బైబిలులో అదేవిధంగా చరిత్ర పుటల్లో చదివాం కాని, మనం ప్రత్యక్షంగా చూసే అవకాశం 2020 సం॥లో కలిగింది. లేఖనాలలో గమనిస్తే కూడా, యాకోబు సంతానముకు దేవాది దేవుడు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం, చుట్టూ ఎన్ని భయంకర పరిష్టితులు వున్నా, తన నమ్మకత్వాన్ని చూపించి వారిని నడిపించినట్లుగా చూడగలం. యెషయా 48:21 "ఎడారి స్థలములలో ఆయన వారిని నడిపించెను వారు దప్పిగొనలేదు రాతికొండలోనుండి వారికొరకు ఆయన నీళ్లు ఉబుక జేసెను ఆయన కొండను చీల్చగా నీళ్లు ప్రవాహముగా బయలుదేరెను". ఈ నూతన సంవత్సరంలోనికి అడుగిడిన మనకు రాబోయే పరిస్థితులు ఎలా వుంటాయో తెలియదు. ఒకవేళ ఎడారి అనుభవం గుండా మనం ప్రయాణించవచ్చు లేక పనిచేయడం అసాధ్యమనిపించేటట్లు ఉండవచ్చు కానీ ఆయన వాగ్దానమును అంటిపెట్టుకొని ముందుకు సాగుదాం. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ దానికి తగిన విధంగా పరిచర్యను మలచుకుంటూ, ఆదిమ సంఘం వలె విశాలమైన హృదయంతో ఇతరుల మరియు పరిచర్య అవసరాలకు తగిన విధంగా స్పందిస్తూ, విలువైన ఈ పరిచర్యను చాలా జాగ్రత్తగా ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనందరిపైన ఉంది.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. క్రిస్మస్ గిఫ్ట్ మన స్టాఫ్ అందరికి సకాలంలో ఇవ్వగలిగిన దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు
2. స్టేట్ ఆఫీస్‌ను మన స్టడీ సెంటర్ ప్రాంగణంలోనికి మార్చడానికి ఏర్పాటుచేయవలసిన వసతుల గురించి
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కావలసిన రూ. 21,00,000 కొరకు

**ప్రశ్న:** ప్రస్తుత పరిస్థితులలో మన యు.ఇ.యస్.ఐ-టి.యస్ రాష్ట్రం ఆర్థికంగా ఎలా నిర్వహించ బడుతుంది?

**జవాబు:** గత రెండు మూడు సంవత్సరాలతో పోలిస్తే, కోవిడ్-19 మహమ్మారి ఉన్నప్పటికీ, దేవుని మహా కృప, సభ్యులు త్యాగపూరితంగా ఇచ్చుటను బట్టి మన రాష్ట్రం ఆర్థికంగా ఎలాంటి కొరత లేకుండా ముందుకు సాగుతుంది. ఇతర ప్రాజెక్ట్స్ కూడా పూర్తి చేసుకోగలుగు తున్నాం! మరియొక సారి ప్రభువు నామంలో అందరికి కృతజ్ఞతలు. దేవునికే మహిమ!!!

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Dec-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,87,557.00 | Field Staff Salaries | 4,19,531.27 |
| Staff Support | 66,000.00 | Office Staff Salaries | 84,053.31 |
| | | Gratuity Fund | 13,970.60 |
| | | Office Rent | 13,000.00 |
| | | Repairs & Maintenance | 28,139.62 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | SWF | 50,862.20 |
| **Total** | **6,53,557.00** | **Total** | **6,53,557.00** |
| | | | |
| UESI (Support from EGF's) | 1,93,800.00 | UESI | 1,93,800.00 |
| Staff Christmas Gift | 2,39,220.00 | Staff Christmas Gift | 1,68,000.00 |
| | | Closing Balance in CG | 71,220.00 |
| **Grand Total** | **4,33,020.00** | **Grand Total** | **4,33,020.00** |

# A New Year To Put Jesus First

by Margaret Cagle

*We welcome the entrance*
*Of another new year.*
*A time to take inventory*
*Is once again here.*

*We count our successes.*
*We remember failures too.*
*We desire to improve*
*In everything that we do.*

*Let's strive to be better*
*Servants for our Lord God*
*And be a blessing to others*
*As on life's road we trod.*

*A new year to serve Jesus.*
*For that we should rejoice.*
*May He top our priority list.*
*May serving Him be first choice.*

Taken from https://www.christart.com/poetry/poem/918

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.